నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
02.
nipuna
Every Wednesday Free Supplement
10 జనవరి 2024
పేజీలు 8

**కురుల రికార్డు**

ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఓ మహిళ అత్యంత పొడవైన కురులతో గిన్నిస్ రికార్డుల్లోకెక్కారు. 46 ఏండ్ల స్మితా శ్రీవాస్తవ 236.22 సెం.మీ. (7 అడుగుల 9 అంగుళాలు) పొడవైన జుట్టుతో ఈ రికార్డును నవంబర్ 30న సాధించారు. 14 ఏండ్ల నుంచి పొడవైన జుట్టును పెంచుతున్నట్లు ఆమె తెలిపారు. తలస్నానం కురులు ఆరబెట్టడం, స్టైలింగ్ ప్రక్రియలకు సుమారు 3 గంటల సమయం పడుతుందన్నారు.

# జాగీరుల రద్దు, క్రమబద్ధీకరణ చట్టం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?



## భూ సంస్కరణలు

1. కింది వాటిని జతపర్చండి.
ఎ. హైదరాబాద్ జాగీర్దారీ రద్దు, క్రమబద్ధీకరణ చట్టం 1. 1950
బి. హైదరాబాద్ కౌలుదారీ, వ్యవసాయ భూముల చట్టం 2. 1955
సి. తెలంగాణ ప్రాంత ఇనాందారీ రద్దు చట్టం 3. 1973
డి. ఆంధ్రప్రదేశ్ భూ గరిష్ఠ పరిమితి చట్టం 4. 1949
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-4, సి-3, డి-1
3) ఎ-4, బి-2, సి-3, డి-1
4) ఎ-4, బి-1, సి-2, డి-3

2. భూ సంస్కరణల లక్ష్యాలను కింది వాటిలో గుర్తించండి.
ఎ. భూమి లేని పేదలకు భూమిని పంపిణీ చేయడం
బి. భూ స్వామ్య సంబంధాల్లో గుణాత్మకమైన మార్పు తేవడం ద్వారా భూ కమతాలు సాగు చేసే వారికి ప్రయోజనం చేకూర్చడం
సి. వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం
డి. ఆర్థికాభివృద్ధికి తోడ్పటం
1) ఎ, డి 2) బి, డి
3) ఎ, సి 4) ఎ, బి, సి, డి

3. భారత ప్రభుత్వం 1975లో భూ సంస్కరణల చట్టం అమలుకు న్యాయపరమైన ఆటంకాలు ఏర్పడకుండా రాజ్యాంగంలో ఎన్నో షెడ్యూల్లో చేర్చింది?
1) 9 2) 10 3) 11 4) 12

4. భూ సంస్కరణల్లో రెండో తరం సంస్కరణలుగా కింది వేటిని పేర్కొంటారు?
ఎ. మధ్యవర్తుల తొలగింపు
బి. కౌలుదార్లకు యాజమాన్య హక్కు
సి. భూ గరిష్ఠ పరిమితి చట్టం
డి. అసైన్డ్ భూముల పంపిణీ
ఇ. భూమి కొనుగోలు కార్యక్రమం
ఎఫ్. అటవీ హక్కుల చట్టం-2006
జి. లైసెన్స్‌డ్ సాగుదార్ల చట్టం-2011
1) ఎ, బి, సి 2) ఎ, డి, జి
3) డి, ఇ, ఎఫ్, జి
4) ఎ, బి, సి, డి, ఇ, ఎఫ్, జి

5. భూ సంస్కరణల్లో ప్రధాన అంశాలుగా కింది వేటిని పేర్కొంటారు?
ఎ. మధ్యవర్తుల తొలగింపు
బి. కౌలు సంస్కరణలు
సి. భూ కమతాలపై పరిమితి
డి. కమతాల సమీకరణ
ఇ. సహకార వ్యవసాయం
1) ఎ, బి, సి 2) బి, డి, ఇ
3) ఎ, డి, ఇ 4) పైవన్నీ

6. ఎంఎస్ బరూచా అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీ (1937)ని దేనిపై సంస్కరణలను సూచించడానికి నియమించారు?
1) ఖల్సా భూములు
2) కౌలు విధానం
3) మధ్యవర్తుల తొలగింపు
4) భూగరిష్ఠ పరిమితి

7. గిరిజనుల భూముల రక్షణ కోసం చేసిన చట్టాన్ని ఏ పేరుతో వ్యవహరిస్తున్నారు?
1) 1 ఆఫ్ 68 2) 1 ఆఫ్ 70
3) 1 ఆఫ్ 56 4) 1 ఆఫ్ 64

8. ఆంధ్రప్రదేశ్ (తెలంగాణ ప్రాంతం) జాగీరుల రద్దు, క్రమబద్ధీకరణ చట్టం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?
1) 1948 ఫస్లీ 2) 1158 ఫస్లీ
3) 1358 ఫస్లీ 4) 1258 ఫస్లీ

9. 1946లో హైదరాబాద్ రాష్ట్రం చేసిన గిరిజన ప్రాంతాల క్రమబద్ధీకరణ ఫస్లీ 1356 చట్టం ద్వారా అన్ని గిరిజన భూముల తగాదాలను ఎవరికి అప్పగించింది?
1) గిరిజన కమిటీలు
2) గిరిజన కమ్యూనిటీలు
3) గిరిజన పంచాయతీలు
4) గిరిజన కమిషన్

10. గిరిజనుల నుంచి గిరిజనేతరులు రిజిస్టర్ కాని తెల్ల పేపర్‌పై లీజు పత్రాలను స్వీకరిస్తే వాటిని ఏమంటారు?
1) సాదా బైనామా 2) స్టాంప్ పేపర్
3) అమ్మక పత్రం 4) సాదా బినామీ

11. అసాధారణ సేవలకు రాజ్యం/ రాజరికం/ దేశం నుంచి భూమిని బహుమతిగా తీసుకున్న వ్యక్తిని ఏమంటారు?
1) జమీందారు 2) ఇనాందారు
3) ఫ్యూడల్ లార్డ్ 4) పట్వారీ

12. భారత స్వాతంత్ర్యానంతరం భూ సంస్కరణలపై సూచనలకు మొదటి కమిటీని వేశారు. ఆ కమిటీ పేరు?
1) పీసీ జోషి కమిటీ
2) జేసీ కుమారప్ప కమిటీ
3) బందోపాధ్యాయ కమిటీ
4) మొరార్జీ దేశాయ్ కమిటీ

13. హైదరాబాద్ కౌలుదారీ, వ్యవసాయ భూముల చట్టం-1950 ప్రకారం చెల్క నేల గల ఖుష్కీ భూమికి తెలంగాణలో కౌలుదారు చెల్లించాల్సిన అత్యధిక అద్దెను ఎంత నిర్ణయించారు?
1) భూ ఆదాయానికి రెండింతలు
2) భూ ఆదాయానికి మూడింతలు
3) భూ ఆదాయానికి నాలుగింతలు
4) భూ ఆదాయానికి ఐదింతలు

14. కౌలుదారీ చట్టం ప్రకారం తెలంగాణ ప్రాంతంలో 1948 కంటే ముందు వరుసగా 6 సంవత్సరాల భూమిని సాగుచేసే వ్యక్తిని ఏమంటారు?
1) భూమి శిస్తును చెల్లించేవాడు
2) మౌళిక కౌలుదారు
3) రక్షణ పొందిన కౌలుదారు
4) సాధారణ కౌలుదారు

15. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి భూ కమిటీ నివేదిక 2006 ప్రకారం తెలంగాణలో ఏ రెండు రకాల కౌలుదార్లు ఉన్నాయి?
1) మౌఖిక, రక్షిత కౌలుదార్లు
2) ఇనాందారీ, రక్షిత కౌలుదార్లు
3) పంటలోని భాగంతో పాటు భూమి శిస్తును చెల్లించే కౌలుదార్లు, సాధారణ కౌలుదార్లు
4) సాధారణ, రక్షిత కౌలుదార్లు

16. ఆంధ్రప్రదేశ్ (తెలంగాణ ప్రాంతం) కౌలుదారీ, వ్యవసాయ భూముల చట్టం 1950 ప్రకారం రక్షణ పొందిన కౌలుదారీ అన్ని హక్కులు ఎవరికి వర్తిస్తాయి?
1) చట్టరీత్యా వారసులకు చెందేవి
2) చట్టరీత్యా వారసులకు చెందవు
3) పునఃపరిశీలనకు అర్హమైనవి
4) రిజర్వ్ చేసినవి

17. కింది వాటిని జతపర్చండి.
ఎ. జమీందారీ విధానం 1.1793
బి. మహల్వారీ విధానం 2.1833
సి. రైత్వారీ విధానం 3.1792
డి. జేసీ కుమారప్ప కమిటీ 4.1948
1) ఎ-1, బి-2, సి-4, డి-3
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-2, బి-1, సి-3, డి-4
4) ఎ-1, బి-4, సి-3, డి-2

18. 1955లో కమతాల గరిష్ఠ పరిమితి చట్టాన్ని ప్రయోగాత్మకంగా ఏ జిల్లాలో మొదటగా అమలుచేశారు?
1) కరీంనగర్ 2) ఖమ్మం
3) వరంగల్ 4) మహబూబ్‌నగర్

19. 1961 ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూముల గరిష్ఠ పరిమితి చట్టం ప్రకారం కుటుంబ కమతాల కనిష్ఠ, గరిష్ఠ పరిమితులు ఎంత?
1) 6, 54 ఎకరాలు
2) 6, 324 ఎకరాలు
3) 10, 54 ఎకరాలు
4) 10, 324 ఎకరాలు

20. మత సంబంధమైన ఇనాం భూములకు కూడా ఇనాంల రద్దు చట్టం అమలవుతుందని ఎప్పుడు పేర్కొన్నారు?
1) 1955 2) 1960
3) 1967 4) 1963

21. హైదరాబాద్ ప్రకటిత గిరిజన ప్రాంతాల క్రమబద్ధీకరణ చట్టాన్ని ఎప్పుడు చేశారు?
1) 1947 2) 1949
3) 1953 4) 1976

22. భూ పరిమితి అంటే?
1) గ్రామీణ భూ పరిమితి యథాతథంగా నిర్ణయించడం
2) నీటి పారుదల కోసం పరిమితిని నిర్ణయించడం
3) పట్టణ ప్రాంత భూ పరిమితులను యథాతథంగా నిర్ణయించడం
4) ఒక కుటుంబానికి ఎంత భూమి ఉండాలనే పరిమితిని నిర్ణయించడం

23. ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణల చట్టం-1973లో సరికాని అంశాన్ని గుర్తించండి?
ఎ. ఈ చట్టం రాష్ట్ర శాసన సభ, శాసన మండలిలో 1972లో ఆమోదం పొందింది
బి. 1973లో రాష్ట్రపతి ఆమోదం పొందింది
సి. 1974లో 38వ రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్‌లో చేర్చారు
డి. ఈ చట్టం 1975, జనవరి 1 నుంచి అమల్లోకి వచ్చింది
1) ఎ, సి 2) బి, డి
3) సి 4) ఎ, బి, సి, డి

24. 1973 భూ గరిష్ఠ పరిమితి చట్టం ప్రకారం ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూమిలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు ఎంత శాతం భూ పంపిణీ చేశారు?
1) 43 శాతం, 8 శాతం
2) 45 శాతం, 8 శాతం
3) 40 శాతం, 10 శాతం
4) 38 శాతం, 10 శాతం

25. కింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి?
ఎ. తెలంగాణలో 2002-12 మధ్య భూమి లేని కుటుంబాల శాతం 43.3 శాతం
బి. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం గ్రామీణ కుటుంబాల్లో 56.19 శాతం, రాష్ట్రంలోని మొత్తం కుటుంబాల్లో 68 శాతం భూమిలేని కుటుంబాలు ఉన్నాయి
సి. సమగ్ర కుటుంబ సర్వే 2014, ఆగస్టు 9న జరిగింది
1) ఎ, సి 2) ఎ, బి, సి
3) సి 4) ఎ, బి

26. లైసెన్స్ సాగుదార్ల చట్టం-2011 అంశంలో సరైన అంశాలను గుర్తించండి.
ఎ. ఈ చట్టాన్ని కోనేరు రంగారావు కమిటీ సిఫారసుల మేరకు ప్రవేశ పెట్టారు
బి. ఈ చట్టం కౌలురైతుల కోసం ప్రవేశ పెట్టారు
సి. ఈ చట్టం ప్రకారం లైసెన్స్‌డ్ సాగుదార్ల సంఖ్య ఎక్కువగా ఉన్న మూడు జిల్లాలు రంగారెడ్డి, వరంగల్, నల్లగొండ
డి. ఈ చట్టం ప్రకారం లైసెన్స్‌డ్ సాగుదార్ల సంఖ్య తక్కువగా ఉన్న రెండు జిల్లాలు నిజామాబాద్, మెదక్
1) బి, డి 2) ఎ, డి 3) బి, సి 4) అన్నీ

27. భూదాన్ ఉద్యమాన్ని వినోబా భావే తెలంగాణలో ఏ గ్రామం నుంచి ప్రారంభించారు?
1) నార్కట్‌పల్లి 2) పోచంపల్లి
3) పెండ్లిపాకల 4) గుండ్రాంపల్లి

28. నిజాం రాజ్యంలో వచ్చిన మొదటి భూ సంస్కరణల చట్టం?
1) మల్‌ఘజారా ల్యాండ్ రెవెన్యూ చట్టం
2) ఆసామి షక్మీ చట్టం
3) వక్ఫ్ భూముల చట్టం
4) అసైన్డ్ భూముల చట్టం

29. హైదరాబాద్ కౌలు వ్యవసాయ భూముల చట్టం (1950)లో ఏ సెక్షన్ ఆధారంగా కౌలుదారులకు యాజమాన్య హక్కులు కల్పించారు?
1) సెక్షన్ 38(డి) 2) సెక్షన్ 38(ఇ)
3) సెక్షన్ 38(ఎఫ్) 4) సెక్షన్ 38(జి)

30. భారత రాజ్యాంగంలో పేర్కొన్న ఏ షెడ్యూల్లోని ప్రాంతాలకు పెసా చట్టం వర్తింపదు?
1) 5 2) 6
3) 5, 6 4) ఏదీకాదు

31. 'ఆపరేషన్ బీఏఆర్‌జీఏ' దేనికి సంబంధించింది?
1) కేరళలో భూ స్వాములపై కౌలుదార్ల ఉద్యమం
2) పశ్చిమ బెంగాల్‌లో భూస్వాములపై కౌలుదార్ల ఉద్యమం
3) బీహార్‌లో భూ స్వాములపై కౌలుదార్ల ఉద్యమం
4) ఛత్తీస్‌గఢ్‌లో భూ స్వాములపై కౌలుదార్ల ఉద్యమం

32. భూ సంస్కరణలకు సంబంధించి కోనేరు రంగారావు కమిటీ సిఫారసుల్లో సరైన అంశాలను గుర్తించండి?
ఎ. ఈ కమిటీ చేసిన సిఫారసుల సంఖ్య- 12 విభాగాల్లో 104
బి. ఈ కమిటీ గిరిజన భూములకు సంబంధించి ఎక్కువ సిఫారసులను చేసింది
సి. అసైన్డ్ భూముల ప్రతిపాదన గ్రామసభ ఆమోదించాలి
డి. భూ వివాదాల పరిష్కారానికి ప్రత్యేకంగా హైకోర్టు బెంచ్ ఉండాలి
1) ఎ, డి 2) ఎ, సి
3) సి, డి 4) అన్నీ సరైనవే

33. దేశంలో ఏ సంవత్సరం నాటికి మధ్యవర్తుల తొలగింపు పూర్తయ్యిందని చెప్పవచ్చు?
1) 1980 2) 1970
3) 1960 4) 1990

34. తెలంగాణ రాష్ట్ర భూ కొనుగోలు పథకంలో సరికాని అంశాలను గుర్తించండి?
ఎ. ఈ పథకాన్ని 2014లో ప్రారంభించారు
బి. ఈ పథకాన్ని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో అమల్లో లేదు
సి. ఈ పథకంలో ఎకరానికి రూ.2 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు వ్యవసాయ భూమిని కొనుగోలు చేయడానికి జిల్లా కలెక్టర్లకు అధికారాలు ఇచ్చారు
1) ఎ, సి 2) సి
3) ఎ, బి 4) బి

35. నిజాం రాజ్యంలో ఖల్సా లేదా జిల్లాబందీ విధానం ఏ సంవత్సరంలో ప్రవేశ పెట్టారు?
1) 1865 2) 1875
3) 1885 4) 1995

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-4, | 2-4, | 3-1, | 4-3, |
| 5-4, | 6-2, | 7-2, | 8-3, |
| 9-3, | 10-1, | 11-2, | 12-2, |
| 13-3, | 14-3, | 15-4, | 16-1, |
| 17-2, | 18-2, | 19-2, | 20-3, |
| 21-2, | 22-4, | 23-3, | 24-1, |
| 25-4, | 26-4, | 27-2, | 28-1, |
| 29-2, | 30-2, | 31-2, | 32-4, |
| 33-3, | 34-4, | 35-1. | |

పన్నాల శ్రవణ్ కుమార్
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

